క్లుప్తంగా

వాటర్ ట్యాంక్‌ల ప్రారంభం



వాటర్‌ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ,ఎమ్మెల్సీ సురేష్‌బాబు

నెల్లిమర్ల: నగర పంచాయతీ పరిధిలోని ఏడో వార్డు గొల్లవీధి, కీర్తివీధిలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్‌లను ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పీవీవీ సూర్య నారాయణరాజు శనివారం ప్రారంభించారు. కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ తన సొంత నిధులతో ఒకటి, మున్సిపల్ నిధులతో మరొక ట్యాంక్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసి నాయుడు, నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, వైఎస్సార్‌సీపీ మండలశాఖ అధ్యక్షుడు చనమల్లు వెంకటరమణ, కౌన్సిలర్లు మైపాడ ప్రసాద్, మొయిద శ్రీనివాసరావు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు రేగాన శ్రీనివాసరావు, జానాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు నంబర్ ప్లేట్లు

• ట్రాఫిక్ డీఎస్పీ విశ్వనాథ్



ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద వాహన తనిఖీల్లో పాల్గొన్న ట్రాఫిక్ పోలీసులు

విజయనగరం క్రైమ్: వాహనదారులు నిబంధనల ప్రకారం నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ డీఎస్పీ డి.విశ్వనాథ్ అన్నారు. పట్టణంలో శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆర్టీసీ కాంప్లెక్స్, కోట జంక్షన్, దాసన్నపేట రైతుబజార్ వద్ద ట్రాఫిక్ ఎస్సైలు లోవరాజు, ఎం.ఎం.రాజు, ట్రాఫిక్ పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. అస్తవ్యస్తమైన నంబర్ ప్లేట్లతో రాకపోకలు సాగిస్తున్న ద్విచక్ర వాహనదారులను గుర్తించి హెచ్చరించారు. వెంటవెంటనే సరైన నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేయించారు. నిబంధనలు అతిక్రమించిన వారికి అపరాధ రుసుం విధించారు.

దుప్పట్ల పంపిణీ



నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న మారం బాలబ్రహ్మారెడ్డి, తదితరులు

విజయనగరం టౌన్: మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని బీపీఎం స్కూల్ పక్కనున్న దుర్గాలమ్మ ఆలయం ఆవరణలో 200 మంది పేదలకు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. రెడ్డి సంక్షేమ సంఘం, దుర్గా సేవా సంఘం ఆధ్వర్యంలో ఆల్ ఇండియా రెడ్డి జేఏసీ అధ్యక్షుడు మారం బాలబ్రహ్మారెడ్డి , రాష్ట్ర రెడ్డి జేఏసీ అధ్యక్షుడు విప్పల శివకుమార్ పాల్గొని రాజన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ రౌతు భాస్కరరెడ్డి, రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షుడు బోర రామచంద్రరెడ్డి, సరగడ కల్యాణి, సరగడ బంగారు రెడ్డి, బోర చంద్రశేఖరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



వ్రతాల్లో పాల్గొన్న భక్తులు

నెల్లిమర్ల: మండలంలోని కొత్తపేటలోని (చిన్నఅన్నవరం) రమారహిత శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి ఆలయంలో శనివారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కొండేటి సురేష్ పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు. అనంతరం అన్నదానం చేపట్టారు.

మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు



పసుపు కొమ్ముల అలంకరణలో అమ్మవారు

విజయనగరం రూరల్: దుప్పాడ గంగానగర్‌లోని శ్రీక్షేత్రమ్‌లో కొలువైన మహాలక్ష్మి అమ్మవారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, శ్రీనివాస రమేష్ ఆచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి పసుపు కొమ్ములతో అభిషకాలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు దుర్గబాలాజీ, ఉమాదేవి దంపతులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో... వైఎస్సార్ స్థానం పదిలం..

• మహానేత ఆశయ సాధనకు కృషి
• డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి
• వాడవాడలా రాజన్న వర్ధంతి



విజయనగరం: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి, తదితరులు



నెల్లిమర్ల: రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ సురేష్‌బాబు, తదితరులు



పూసపాటిరేగ: రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అప్పలనాయుడు, తదితరులు



డెంకాడ: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ, నాయకులు, తదితరులు



విజయనగరం రూరల్: వైఎస్సార్ విగ్రహం వద్ద ఎంపీపీ అప్పలనాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు

విజయనగరం: దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. వైఎస్సార్‌సీపీ విజయనగరం నియోజకవర్గం ఆధ్వర్యంలో రాజశేఖరరెడ్డి వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. సీఎంఆర్ కూడలి వద్ద ఉన్న మహానేత వైఎస్సార్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అందిస్తూ సువర్ణ పరిపాలనకు వైఎస్ నాంది పలికారని గుర్తు చేశారు. సుపరిపాలనతో ప్రజల హృదయాలలో నిలిచిపోయారన్నారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివి నేడు మంచి స్థాయిలో ఉన్నారంటే అది వైఎస్ చలవేనన్నారు. ఆరోగ్యశ్రీ పథకానికి రూపకల్పన చేసి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన దేవుడని కొనియాడారు. అటువంటి మహానుభావుడి ఆశయ సాధనే లక్ష్యంగా జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. మహానేత స్ఫూర్తితోనే ప్రతి ఒక్కరం పనిచేస్తున్నట్లు చెప్పారు. అవినీతిపై పోరాటం చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పుకుంటున్నారని.. అసలు రాష్ట్రంలో ఎక్కడ అవినీతి జరిగిందో ముందు చెప్పాలని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాకే జమ చేస్తూ.. ఎక్కడా రూపాయి అవినీతి జరగకుండా పాలన సాగిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందని తెలిపారు. మహానేత చూపిన సేవా మార్గంలో భాగంగా నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ముచ్చు లయాయాదవ్, కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ ఎస్‌వీవీ రాజేష్, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, హౌసింగ్ కమిటీ ప్రతినిధి కంటుభుక్త తవిటిరాజు, పరిశ్రమల అభివృద్ధి సలహా మండలి డైరెక్టర్ ఎస్. బంగారునాయుడు, పలు డివిజన్‌లకు చెందిన కార్పొరేటర్లు, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి..

విజయనగరం ఫోర్ట్: బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి వైఎస్సార్ కృషి చేసారని డీసీసీ అధ్యక్షుడు సరగడం రమేష్‌కుమార్ తెలిపారు. స్థానిక డీసీసీ కార్యాలయంలో రాజన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్టీలు, కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సతీష్‌కుమార్, కరీమ్, షరీఫ్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రుల ఆరాధ్యదైవం వైఎస్సార్..

నెల్లిమర్ల: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆంధ్రుల ఆరాధ్య దైవమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా నెల్లిమర్లలోని రామతీర్థం జంక్షన్‌లో ఉన్న వైఎస్ విగ్రహానికి ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పీవీవీ సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చనమల్లు వెంకటరమణ, తదితరులు మొయిద జంక్షన్‌లోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదమహిళలకు చీరలు పంపిణీ చేశారు. అలాగే కొత్తగా ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమం కోసం వైఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. ఎమ్మెల్సీ సురేష్‌బాబు మాట్లాడుతూ, తండ్రి ప్రారంభించిన సంక్షేమ పథకాలను ఆయన తనయుడు, ప్రస్తుత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కొనసాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, వైఎస్సార్‌సీపీ మండలశాఖ అధ్యక్షుడు చనమల్లు వెంకటరమణ, కౌన్సిలర్లు మైపాడ ప్రసాద్, మొయిద శ్రీనివాసరావు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు రేగాన శ్రీనివాసరావు, జానాప్రసాద్, నొవడ శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి గంటా సతీష్, తదితరులు పాల్గొన్నారు.



భోగాపురం: రాజశేఖరరెడి విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ రాజన్న అంటూ నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చిరస్మరణీయుడు..

డెంకాడ: తన పాలన ద్వారా ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న దివంగత నేత రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు అన్నారు. డెంకాడ ప్రధాన కూడలి వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, వైఎస్సార్ పాలన రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. అనంతరం పీహెచ్‌సీలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, సర్పంచ్‌లు పతివాడ గౌరి, గూడేల విష్ణు, లెంక లక్ష్మణరావు, సువ్వాడ రమేష్, తిరోతు త్రిమూర్తులు, కోరాడ కనకరాజు, ఎంపీటీసీ సభ్యుడు విజినిగిరి అచ్చుంనాయుడు, పార్టీ నాయకులు కోరాడ కోటినాయుడు, బలసా అప్పారావు, రామునాయుడు, గోపాలకృష్ణ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

– పెదతాడివాడలో..

మండలంలోని పెదతాడివాడలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు కరుమజ్జి త్రినాథరావు, ఎంపీటీసీ సభ్యులు గాదిపల్లి రమేష్, పొంతపల్లి జగన్నాథం, నాయకులు గాదిపల్లి పెదరామ్మూర్తి, చింతపల్లి రామ్మూర్తి, చిరంజీవిరాజు, జేసీఎస్ కన్వీనర్ సారిక గౌరి, తదితరులు పాల్గొన్నారు.

– చిరస్థాయిగా నిలిచారు

పూసపాటిరేగ: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజలు హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని నెల్లిమర్ల శాసనసభ్యుడు బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజశేఖరరెడ్డి పాలన స్వర్ణయుగంలా సాగిందన్నారు. ఇప్పుడు ఆయన తనయుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కూడా అదే పాలనను కొనసాగిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి రాజేష్‌వర్మ, జెడ్పీటీసీ సభ్యురాలు మహంతి సీతాలక్ష్మి వైఎస్సార్‌సీపీ నాయకులు పి. అప్పలనాయుడు, మహంతి శ్రీనివాసరావు, మహంతి జనార్దనరావు, మహంతి లక్ష్మణరావు, దేశెట్టి గణేష్, చాపల సత్తిబాబు, కొత్తకోట శ్రీరాములు, టొంపల సీతారాం, తాడిశెట్టి బాబు, లంకలపల్లి రాజారావు, రౌతు సాయికుమార్, కొయ్య ఎల్లన్నరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడల్లో ..

నెల్లిమర్ల రూరల్: మండలంలోని వాడవాడలా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి నిర్వహించారు. పూతికపేటలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ యడ్ల గోవింద ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దన్నానపేట, రామతీర్థం, సతివాడ, మల్యాడ, కొండవెలగాడ, మొయిద, తదితర గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు వర్ధంతి నిర్వహించారు.

భోగాపురంలో...

భోగాపురం: మండల కేంద్రంలోని పీఏసీఎస్ వద్ద నున్న రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి పార్టీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి పూలమాలలు వేసి జోహార్ రాజన్న అంటూ నినాదాలు చేస్తూ నివాళులర్పించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి ఎర్రప్పలనారాయణ, మత్స్యశాఖ డైరెక్టర్ ఎం.నరసింహులు, పడాల భానుప్రకాష్, పడాల శ్రీనివాసరావు, సుందర హరీష్, పోతిరెడ్డి గోపి, పట్నా తాతయ్యలు, తదితరులు పాల్గొన్నారు.

– గ్రామాల్లో..

విజయనగరం రూరల్: మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని వైఎస్సార్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని దుప్పాడ, జొన్నవలస, చెల్లూరు గ్రామాలతో పాటు 13 గ్రామ సచివాలయాల పరిధిలో పార్టీ నాయకులు, వైయస్సార్ అభిమానులు గ్రామాల్లో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దుప్పాడలో ఎంపీపీ మామిడి అప్పలనాయుడు మాట్లాడుతూ, రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధితో రాష్ట్ర ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ నడిపేన శ్రీనివాసరావు, జొన్నవలస పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్ల త్రినాథ్, కె.రాములప్పుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే చెల్లూరులో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బోధ అప్పలకృష్ణ ఆధ్వర్యంలో వర్ధంతి జరిగింది.



విజయనగరం ఫోర్ట్: వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



నెల్లిమర్ల రూరల్: పూతికపేటలో నివాళులు అర్పిస్తున్న పార్టీ నాయకులు యడ్ల గోవింద, తదితరులు

జగనన్నతోనే సంక్షేమం

• ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



లబ్ధిదారుకు పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

పూసపాటిరేగ: అన్నివర్గాల సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమని నెల్లిమర్ల శాసనసభ్యుడు బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. శనివారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో నూతనంగా మంజూరైన 451 పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏ ఇతర రాష్ట్రంలోనూ లేని విధంగా మన రాష్ట్రంలో నవరత్నాలతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ జగనన్న దేశానికే మార్గదర్శిగా నిలిచాడని కొనియాడారు. ఎటువంటి సిఫార్సులు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని చెప్పారు. మాజీ సీఎం చంద్రబాబునాయుడు కల్లబొల్లి మాటలతో ప్రజల వద్దకు వస్తుడని, రానున్న ఎన్నికల్లో ఓటుతో టీడీపీ నాయకులకు బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు మహంతి సీతాలక్ష్మి, ఎంపీడీఓ జి.రామారావు, తహసీల్దార్ ఇ.భాస్కరరావు, ప్రజాప్రతినిధులు పి. అప్పలనాయుడు, మహంతి శ్రీనివాసరావు, మహంతి జనార్దనరావు, ఎం.లక్ష్మణరావు, టి.సీతారాం, దేశెట్టి గణేష్, తాడిశెట్టి బాబు, చాపల సత్తిబాబు, డి. ఈశ్వరరావు, కొయ్య ఎల్లన్నరెడ్డి, లంకలపల్లి రాజారావు, రౌతు సాయికుమార్, ఎడ్ల రామకృష్ణ, పి. మహేష్, తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్పుల పంపిణీ



విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేస్తున్న కాళిదాసురెడ్డి, తదితరులు

పూసపాటిరేగ: మండలంలోని కుమిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం స్కాలర్‌షిప్పులు పంపిణీ చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకుడు నీలాపు కాళిదాసురెడ్డి సొంత నిధులతో ఉపకార వేతనాలు, నోట్ పుస్తకాలు అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీదేవి, గ్రామస్తులు రమణ, దుర్గరాజు, తదితరులు పాల్గొన్నారు.

• ప్రకృతి సోయగం..



విజయనగరం – గుంకలాం రోడ్డుకు వెళ్లే బైపాస్ రోడ్డులో పచ్చని పొలాలు కనువిందు చేస్తున్నాయి. కనుచూపు మేర ప్రాంతమంతా పచ్చటి చీర కప్పుకున్నట్లుంది. పచ్చటి వాతావరణం చూపరుల మనసును రంజింపజేస్తోంది. – సాక్షి ఫొటోగ్రాఫర్, విజయనగరం

ఆదర్శ పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహం



ఆదర్శ పాఠశాలలో ఆవిష్కరించిన సరస్వతీదేవి విగ్రహం

భోగాపురం: మండలంలోని నందిగాం గ్రామానికి చెందిన మధురకవి వేణుగోపాలరావు తన తండ్రి సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.